క్లుప్తంగా

ఏపీపీగా నాగబాబు బాధ్యతల స్వీకరణ



జయలక్ష్మి నుంచి ఉత్తర్వులు తీసుకుంటున్న ఏపీపీ నాగబాబు

కాకినాడ లీగల్: కాకినాడ మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దండు్రపోలు నాగబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పీవీఎస్ జయలక్ష్మి వద్ద నుంచి ఏపీపీ నాగబాబు ఉత్తర్వులు తీసుకున్నారు. ఆయన 33 ఏళ్లుగా కాకినాడలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నాగబాబుకు పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి సదస్సులు



కూరాడ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

కరప: రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ అన్నారు. కూరాడలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. భూ సమస్యలపై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు వెలుగుబంట్ల సూరిబాబు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ డి.దుర్గాప్రసాద్, మండల సర్వేయర్ ఎస్.రూపావతి, వీఆర్వోలు వాసంశెట్టి శ్రీనివాస్, కరెడ్ల గణపతి రావు, హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

28న న్యూడెమోక్రసీ విలీన సభ



పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

కాకినాడ సిటీ: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28వ తేదీన జరిగే సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ పోస్టర్లు, కరపత్రాలను గురువారం స్థానిక ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ 2013లో రాజకీయ విభేదాల కారణంగా రెండుగా చీలిపోయిందన్నారు. తిరిగి రెండు పార్టీలు రాజకీయ విభేదాలు, నిర్మాణ సమస్యలు పరిష్కరించుకొని, ఒకే న్యూడెమోక్రసీగా ఏర్పడాలని రెండు కేంద్ర కమిటీలు నిర్ణయించినట్లు తెలిపారు.

హరిదాసుకు సన్మానం



రమణయ్యపేటలో హరిదాసుకు నూతన వస్త్రాలు సమర్పిస్తున్న సభ్యులు

కాకినాడ రూరల్: కృష్ణుడికి ప్రతిరూపంగా ధనుర్మాసం నెల రోజుల పాటు సూర్యోదయానికి తిరుప్పావై పఠిస్తూ, అక్షయపాత్రను ధరించి గ్రామ సంచారం చేసే హరిదాసును ఘనంగా సత్కరించారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం హరిదాసుడికి నూతన వస్త్రాలను బహూకరించి, ప్రజలకు భోగ భాగ్యాలు కలిగేలా హరి సంకీర్తనలు చేయాలని కోరారు. విశ్రాంత ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్నప్రసాద్, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బోట్‌క్లబ్: ప్రస్తుతం కనీసం గౌరవ వేతనం లేక, ఉద్యోగ భద్రత లేక వలంటీర్ల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వలంటీర్లకు గౌరవ వేతనం పెంచుతామని ఎన్నికల ముందు కూటమి నేతలు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం వీరికి రూ.10 వేల గౌరవ వేతనం అమలు చేయాలన్నారు. వారిని విధుల్లోకి తీసుకోకుండా ఇబ్బందులుకు గురిచేయడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది వలంటీర్లు పీజీలు, డిగ్రీలు చేసి కూడా రూ.5 వేల వేతనానికి పని చేసేందుకు సిద్ధపడ్డారంటే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

స్మార్ట్ సిటీ.. ఇదో పిటీ..!

- అభివృద్ధికి ఆమడ దూరంలో పారిశ్రామిక నగరం
- కనీస స్థాయిలో కానరాని వసతులు
- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- దోమలు, రోగాలతో జనం అవస్థలు



గాంధీనగర్ పార్కు సమీపంలో శిథిలమైన ప్రధాన డ్రైన్ రక్షణ గోడ



రామారావుపేటలో పూడిపోయిన ప్రధాన డ్రైనేజీ

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): కొంతకాలంగా పారిశ్రామిక నగరం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. అభివృద్ధి పేరు చెబితే కాకినాడ నగరం ఆమడ దూరంలో ఉంటోంది. పేరుకే స్మార్ట్ సిటీ. అయినా.. అదే స్థాయిలో వసతుల కల్పనలో నగరపాలక సంస్థ విఫలమైందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్లాది రూపాయల బడ్జెట్ ఉన్న కాకినాడ నగరంలో రోజురోజుకూ డ్రైనేజీ వ్యవస్థ నిర్వీర్యమవుతోంది.

నగర జనాభాకు తగ్గట్టుగా డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చెందకపోవడంతో, దుర్వాసన, మురుగునీరు పోయేందుకు మార్గం లేక దోమల సమస్య తీవ్రతరమవుతోంది. దీంతో దోమకాటు వల్ల వచ్చే మలేరియా, డెంగీ వంటి జ్వరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతోంది. నగరంలో గాంధీనగర్, అచ్యుతాపురం, మధురానగర్, భానుగుడి, శ్రీనగర్, సురేష్ నగర్, కచ్చేరి పేట, పాత బస్టాండ్, ఇంద్రపాలెం, ట్రెజరీ కాలనీ, అశోక్ నగర్, మెయిన్‌రోడ్, రామకృష్ణారావుపేట, సాంబమూర్తినగర్, రేచర్లపేట, రామారావుపేట తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ చూస్తే, స్మార్ట్‌సిటీ స్థాయిలో నగరం ఏ మేరకు అభివృద్ధి జరిగిందో అవగతమవుతోంది.

పూడికలతో నిండి..

ఆయా ప్రాంతాల్లో ప్రధాన డ్రైనేజీలతో పాటు, చిన్న కాలువలు కూడా మురుగు నీటి ప్రవాహం లేకుండా పూర్తిగా పూడికలతో నిండిపోయాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలకు రక్షణ గోడలు శిథిలమయ్యాయి. గాంధీనగర్ పార్కు, గాంధీనగర్, చిన మార్కెట్, ఎల్విన్‌పేట, క్షత్రియ పరిషత్ ఫంక్షన్ హాలు తదితర ప్రాంతాల్లో డ్రైనేజీలు పూడికలు తీయక, మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది. దీంతో డ్రైనేజీల నుంచి దుర్వాసన వెదజల్లుతోంది.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో..

కోట్లాది రూపాయల స్మార్ట్ సిటీ నిధులున్నా అధికారులు డ్రైనేజీల నిర్వహణపై దృష్టి పెట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలులు గడుస్తున్నా, నగరంలో ప్రధాన సమస్యలలో కీలకమైన డ్రైనేజీలపై దృష్టి పెట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ పారిశుధ్య యంత్రాంగం రోజువారీ డ్రైన్ల క్లీనింగ్ చేపట్టాలని కోరుతున్నారు.

నగరంలోని సంతచెరువు, సినిమా రోడ్ ప్రాంతంలో కల్వర్టుల వద్ద పూడికలు పేరుకుపోయాయి. కొన్ని ప్రాంతాల్లో హోటళ్లు ఎక్కువగా ఉండడంతో వాటి నుంచి కాలువలకు చేరే వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది తొలగించకపోవడం వల్ల దుర్గంధం ఎక్కువైందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం డ్రైనేజీలపై దృష్టి సారించి, మురుగు నీరు పారేలా పూడికలు తీయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దోమల నిర్మూలన మందు చల్లించి, నగరాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

దోమలతో తిప్పలు

మురుగు నీటి వల్ల చీకటి పడ్డాక దోమల దండయాత్ర మొదలవుతోంది. రోజురోజుకూ దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నారులు ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దోమల సమస్య అధికం



నగరంలో గతంలో కంటే ఇప్పుడు దోమలు ఎక్కువగా ఉన్నాయి. రాత్రుళ్లు దోమల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. కార్పొరేషన్ అధికారులు కాలువల్లో దోమల మందు చల్లించి, ఈ సమస్యను పరిష్కరించాలి.

– శ్యామ్‌కుమార్, కాకినాడ

ప్రధాన కాలువ అభివృద్ధి చేయాలి



నగరంలో ప్రధాన సమస్యల్లో డ్రైనేజీ సమస్య ఒకటి. ప్రధాన కాలువల్లో పూడికలు తీయకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచి, దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు స్పందించి స్మార్ట్ సిటీ స్థాయిలో డ్రైనేజీలు అభివృద్ధి చేయాలి.

– సీహెచ్ శామ్యూల్ విక్టర్, రామారావుపేట

గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలి



కరప పోలీసు స్టేషన్‌లో సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

- ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్
- కరప పోలీసు స్టేషన్ తనిఖీ

కరప: నేరాలను అదుపు చేసేందుకు రాత్రి సమయంలో గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. అక్కడి రికార్డులను తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీసుస్టేషన్‌ను సందర్శించి, రికార్డుల నిర్వహణను, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్‌కు ఎక్కువగా ఎటువంటి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. క్రైమ్‌రేట్ పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలను ఆయన స్టేషన్ సిబ్బందికి వివరించారు. వచ్చే సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందాలు, గుండాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా ఐజీ అశోక్ కుమార్‌కు కరప ఎస్సై టి.సునీత స్వాగతం పలికారు. తర్వాత పోలీసుస్టేషన్ సిబ్బంది నుంచి ఐజీ అశోక్‌కుమార్ గౌరవ వందనం స్వీకరించారు. ఎస్పీ విక్రాంత్‌పాటిల్, ట్రైనీ ఎస్పీ, ఇన్‌ఛార్జ్ డీఎస్పీ, సీఐ తదితరులు ఉన్నారు.

కూర్మావతారంలో సీతారామస్వామి



కూర్మావతారంలో దర్శనమిచ్చిన సీతారామస్వామి



ప్రత్యేకాలంకరణలో వేణుగోపాలస్వామి

బోట్‌క్లబ్: నగరంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న సీతారామస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం స్వామివారు కూర్మావతారంలో భక్తులను దర్శనమిచ్చారు. స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు ఉదయం పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ప్రత్యేకాలంకరణలో..

ధనుర్మాస వ్రత మహోత్సవాలు, రజిత అలంకార ఉత్సవాల్లో భాగంగా స్థానిక దేవాలయం వీధిలో ఉన్న రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారు గురువారం కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ఆలయ అర్చకులు పొందూరు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

కరప మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్శెట్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

మానవ జన్మను సార్థకం చేసుకోవాలి



నడకుదురు క్రిస్మస్ వేడుకల్లో క్యాండిల్ సర్వీసు నిర్వహిస్తున్న కన్నబాబు

కరప: అన్ని జన్మలలో మానవజన్మే మహోన్నతమైందని, లోక రక్షకుడు ఏసు ప్రభువు చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడిచి మానవ జన్మను సార్థకత చేసుకోవాలని వైఎస్సార్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. నడకుదురులో బుధవారం రాత్రి క్రైస్ట్ బిలీవర్స్ చర్చి ఫాదర్ రెవరెండ్ మేడపాటి రాజ్‌కుమార్, ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ వార్షిక, క్రిస్మస్ వేడుకల్లో కన్నబాబు మాట్లాడారు. కరోనా వంటి కల్లోలం ఎదురైనా జీవిస్తున్నామంటే ఆ దేవుడి కృపతోనేనన్నారు. అన్ని వర్గాల వారిని ఒక వేదికపైకి తీసుకొచ్చి, క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న ఫాదర్ రాజ్‌కుమార్‌ను అభినందించారు. క్రీస్తు చూపిన మార్గంలో నడచుకుంటూ, సాటివారిపై ప్రేమ, దయ, కరుణతో మసలుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఎండ్ టైమ్స్ బైబిల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రెవరెండ్ జీపీ జాస్పర్ మాట్లాడుతూ, క్రీస్తు రాక పరమార్థాన్ని, క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఫాదర్ రాజ్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్యాండిల్ సర్వీసు నిర్వహించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ప్రముఖులు దాలిపర్తి శ్రీనివాస్, మార్శెట్ల వెంకటరమణ, సాదే లోహిదాస్, జె.చిన్నారావు, జవ్వాది సతీష్, యాసలపు దుర్గాప్రసాద్, పబ్బినీడి చక్రరావు, వై.కృష్ణార్జున, పి.బాలసుబ్రహ్మణ్యం, దైవజనులు మేడపాటి కృపావరం, సువర్ణరాజు, బ్రదర్ థామస్ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్

క్రీస్తు ప్రేమను కలిగి జీవించాలి

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): ఏసు క్రీస్తు ప్రేమను కలిగి, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ జీవించాలని కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాత్రి భానుగుడిలోని రిజర్వుపోలీస్ యూనియన్ బాప్టిస్టు చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసు కుటుంబాలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

ఎండోమెంట్ ఏసీకి సర్పవరం గ్రామస్తుల వినతి



సర్పవరం సదస్సులో వినతులు స్వీకరిస్తున్న ఏసీ దుర్గాభవాని

కాకినాడ రూరల్: తమ నివాస ప్రాంతాలు నిషేధిత జాబితాలో ఉండడంతో రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, ఆ జాబితా నుంచి తొలగించి తమకు న్యాయం చేయాలని సర్పవరం గ్రామస్తులు పలువురు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం డిప్యూటీ తహసీల్దార్ కల్యాణ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అల్లు దుర్గాభవాని హాజరయ్యారు. తొలుత ఈ రెవెన్యూ సదస్సుపై గ్రామస్తులకు సమాచారం లేదని, మరో రోజు ఏర్పాటు చేయాలని కొందరు పట్టుబట్టారు. దీనిపై స్పందించిన రెవెన్యూ సిబ్బంది.. శనివారం మరోసారి ఏర్పాటు చేస్తామని, ఇప్పుడు యధావిధిగా నిర్వహిస్తామని చెప్పారు. గ్రామంలో భావనారాయణ స్వామి ఆలయ భూములు ఈనాం భూములుగా ఎక్కువగా ఉండడంతో గ్రామంలోని గృహాలకు రిజిస్ట్రేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని పలువురు కోరారు. దీనిపై స్పందించిన ఏసీ దుర్గాభవాని మాట్లాడుతూ, సర్పవరం గ్రామంలో భావనారాయణ స్వామి ఆలయానికి సుమారు 200 ఎకరాల ఈనాం భూమి ఉన్నట్టు రెవెన్యూ రికార్డుల్లో ఉందన్నారు. ఈ భూములు దేవస్థానం స్వాధీనంలో లేకుండా వేరే వేరే వ్యక్తులు ఆక్రమణలో ఉన్నాయన్నారు. వారందరూ రిజిస్ట్రేషన్లు జరగాలనే ఉద్దేశంతో వినతిపత్రాలు ఇస్తున్నారని, ఆ సమాచారం సేకరిస్తున్నామని వివరించారు.

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10

పోరాట యోధుడు రంగా

వైఎస్సార్ సీపీ నేతల ఘన నివాళి

కాకినాడ: నిరంతరం ప్రజా సేవలో కొనసాగుతూ, ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిన దివంగత వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ కాకినాడ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం దివంగత రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నగరాధ్యక్షురాలు శివప్రసన్న, కౌడా మాజీ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నాయకులు, కార్యకర్తలు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌడ మాజీ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాల ద్వారా ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రంగా పాటుపడ్డారన్నారు. ప్రతి కార్యకర్త ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఆర్టీసీ కాలనీలో ఉన్న ఐదు గుళ్ల సముదాయంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్ర, శని వారాలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆర్చకుడు పవన్ కుమార్ తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా చేపట్టే పూజల్లో భాగంగా లక్ష తులసి దళ పూజ, వేంకటేశ్వర మూల మంత్ర సహిత మహా సుదర్శన హోమం నిర్వహిస్తామన్నారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

విద్యుత్ సరఫరా నేడు నిలిపివేత

కరప: మండలంలోని నడకుదురులో ఉన్న సబ్‌స్టేషన్‌లో వార్షిక మరమ్మతులు, కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు తదితర పనులు నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ డీఈ ఉదయ్‌భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నడకుదురు సబ్‌స్టేషన్ పరిధిలోని నడకుదురు, గురజనాపల్లి, పెనుగుదురు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కాకినాడ అధికారులు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కళాశాలలు/అధికారులు

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788
జిల్లా రవాణాశాఖాధికారి	9154294104
జిల్లా విద్యాశాఖాధికారి	9849909104
స్కిల్ డవలప్‌మెంట్ కార్యాలయం	8500885866

కాకినాడ సినిమాలు



ఆనంద్ సినిమాస్: బేబీ జాన్, పుష్ప-2, ముఫాసా, బరోస్
దేవీ మల్టీప్లెక్స్: పుష్ప-2, ముఫాసా, విడుదల-2, యుఐ
సత్యగౌరి: ముఫాసా
తిరుమల: బచ్చలమల్లి
సీఅండ్‌సీ: శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్, ముఫాసా,
శ్రీప్రియ: ముఫాసా
పద్మప్రియ: పుష్ప-2